# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక : 147 శుక్రవారం 30, జనవరి 2026 పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com




# వనదేవతలకు వరాల మొక్కులు

**అంగరంగ వైభవంగా మండెమెలిగే పండుగ**
**సమ్మక్క, సారలమ్మ మందిరాల్లో సిద్ధబోయిన, కాక వంశీయుల పూజలు**
**అమ్మవార్ల దర్శనానికి తరలివస్తున్న భక్తులు**
**తల్లులకు ప్రణమిల్లి ఎత్తు బంగారం సమర్పిస్తున్న ప్రజలు**
**రద్దీగా మారుతున్న జంపన్న వాగు, గద్దెల ప్రాంతాలు**
**సమ్మక్క-సారలమ్మల నామస్మరణతో పులకించిన మేడారం**
**అధికార లాంఛనాలతో సమ్మక్కకు స్వాగతం**
**చిలకలగుట్ట నుంచి మేడారం వరకు మూడంచెల భద్రత**
**గద్దెలపై కొలువుదీరిన వనదేవతలు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
మేడారంలో అపురూప ఘట్టం ఆవిష్కృతమైంది. సాహో సమ్మక్క.. సాహో సారలమ్మ.. అనే భక్తిపారవశ్యం.. ఆ గిరిజన వన దేవతల నామస్మరణ.. జయజయధ్వనులతో ఆ ప్రాంతం ప్రతిధ్వనించింది. కాకతీయ సేనలపై అసామాన్య పోరాటపటిమను ప్రదర్శించి.. అడవి బిడ్డల గుండెల్లో వీరనారీమణిగా నిలిచిన సమ్మక్క రాక కోసం యావత్ భక్తకోటి ఎదురుచూడగా.. వన దేవత గుట్ట దిగగానే జనం జేజేలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. కోయదొరల డప్పు చప్పుళ్లు, డోలు వాద్యాలు.. శివసత్తుల పూనకాల మధ్య సమ్మక్క అడవిని వీడి జనం మధ్యకు వచ్చి గద్దెలపైకి చేరింది. కొలిచిన వారికి కొంగుబంగారమై కోర్కెలు తీర్చే తల్లుల దర్శనానికి మొక్కులు తీర్చుకునేందుకు భక్తజనం తండోపతండాలుగా ..మిగతా 2లో



# కేసీఆర్‌కు సిట్ పిలుపు

**ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు**
**కేసీఆర్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం నోటీసులు**
**హైదరాబాద్ నందినగర్‌లో ఆయన నివాసానికి వెళ్లి నోటీసులు అందజేత**
**ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వివరణ ఇవ్వాలని**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత కొంత కాలంగా ప్రచారం జరుగుతున్నట్టే.. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు ఇచ్చింది. కేసు విచారణలో భాగంగా క్షేత్రస్థాయిలో ఆధారాలను సేకరించిన సిట్ అధికారులు.. చివరకు కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించింది. ఈ మేరకు సిట్ అధికారులు గురువారం నేరుగా హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయన పీఏకు నోటీసులు అందజేశారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉండాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 65 ఏళ్లు పైబడిన దృష్ట్యా కేసీఆర్‌కు విచారణ సమయంలో స్టేషన్ హాజరు ప్రత్యేక మినహాయింపునిచ్చారు. జూబ్లీహిల్స్ స్టేషన్‌కు రావొచ్చు లేదంటే.. హైదరాబాద్‌లోని ..మిగతా 3లో

## కేసీఆర్ కు నోటీసులు దుర్మార్గపు చర్య

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**విచారణ పేరిట ప్రతీకారం**
**అసమర్థ కాంగ్రెస్ కు ప్రజలే బుద్ధి చెబుతారు**




## రాజకీయ కక్షతోనే కేసీఆర్ కు నోటీసులు

**మాజీ మంత్రి హరీశ్ రావు**
**ప్రజావ్యతిరేకత నుంచి తప్పించుకునేందుకే సర్కార్ సిట్ డ్రామా**




# బీజేపీ బీసీ వ్యతిరేకి

**2011లో కాంగ్రెస్ చేసిన తప్పే బీజేపీ చేస్తోంది**
**బీజేపీ కుట్రను బీఆర్ఎస్ ఖండించలేదు**
**జనగణనపై కేంద్రానికి నివేదిక ఇస్తాం**
**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
కేంద్రంలోని బీజేపీ సర్కార్ కులగణన విషయంలో దేశ ప్రజలను మోసం చేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. దేశవ్యాప్తంగా త్వరలో నిర్వహించతలపెట్టిన జరగబోయే జనగణన డాక్యుమెంట్‌లో.... గతంలో ఉన్న మాదిరిగానే ఎస్సీ, ఎస్టీ కేటగిరి పెట్టి ఓబీసీ, ఇతర కులాలను ఇతరులు అని పొందుపర్చారని విమర్శించారు. దీంతో కులం దాని కింద ఉండే ఉప కులాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని ఖాజా మెన్షన్ లో కేంద్ర జన గణనలో కులగణన పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవిత రౌండ్ టేబుల్ సమావేశం ప్రారంభానికి ముందు అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు ..మిగతా 2లో



## ఫోన్ ట్యాపింగ్ కారకులను శిక్షించాల్సిందే

**జాగృతి అధ్యక్షురాలు కవిత**
**ఎన్నికలు ఉన్నందునే కేసీఆర్ కు నోటీసులు**

## అత్యంత ప్రమాదకర స్థితిలో మేడిగడ్డ బ్యారేజ్



**పార్లమెంట్‌లో బ్యారేజ్ ప్రస్తావన**
**తీవ్రమైన లోపాలు, తక్షణ జోక్యం అవసరం**
**కేంద్ర జలశక్తి సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
దేశంలో డ్యాంల భద్రత, పాత డ్యాంల ప్రస్తుత పరిస్థితిపై పార్లమెంటులో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి కీలక ప్రకటన చేశారు. ముఖ్యంగా తెలంగాణలోని మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజ్‌ను ..మిగతా 2లో

## కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి

**మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**
**రాష్ట్రానికి నిధులు తెచ్చే సత్తా బీజేపీకే ఉంది**
**అభివృద్ధి కోసం చిల్లిగవ్వ లేదని సీఎం చెప్పారు**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలూ నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
ప్రస్తుతం రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధికి వెచ్చిస్తోన్న ప్రతి రూపాయి కేంద్రం పంపించిందేనని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దివాళా తీసింది, నన్ను కోసినా ఒక్క రూపాయి లేదు అని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పిన ..మిగతా 2లో



## దేశ పురోగతిలో ఆదివాసీ, గిరిజనుల పాత్ర కీలకం

**కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జోయల్ ఓరం**
**గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కేంద్రం ప్రాధాన్యత**
**20వేల గిరిజన గ్రామాల్లో రూ.24వేల కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు**




## స్పీకర్ నుంచి పిలుపు రాలేదు

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం**
**పార్టీ ఫిరాయింపు నోటీసులపై నా న్యాయవాది స్పీకర్ కు లేఖ రాశారు**
**బీఆర్ఎస్ నన్ను సస్పెండ్ చేయలేదు**
**ఉప ఎన్నిక వచ్చినా భయపడను**



**హైదరాబాద్, (ప్రజా-స్వరం):**
పార్టీ ఫిరాయింపు కేసు వ్యవహారంలో విచారణకు రావాలని అసెంబ్లీ స్పీకర్ నుంచి తనను ఎలాంటి ఆదేశాలు రాలేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. విచారణ నిమిత్తం తనను వ్యక్తిగతంగా హాజరుకావాలని స్పీకర్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని ..మిగతా 2లో

## కేసీఆర్ కు నోటీసుల వెనక రాజకీయ దురుద్దేశం లేదు

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**
**సిట్ విచారణ పారదర్శకంగా జరుగుతోంది**
**కేసీఆర్ కు నోటీసులు దర్యాప్తులో భాగమే**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా సిట్ అధికారులు మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం వెనక రాజకీయ దురుద్దేశం లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ పారదర్శకంగా సాగుతోందని పునరుద్ఘాటించారు. దర్యాప్తు ప్రక్రియలో భాగంగా ..మిగతా 2లో



# దేశ పురోగతిలో ఆదివాసీ, గిరిజనుల పాత్ర కీలకం

- కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జోయల్ ఓరం
- గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కేంద్రం ప్రాధాన్యత
- 20వేల గిరిజన గ్రామాల్లో రూ.24వేల కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు



హైదరాబాద్, (ప్రజాస్వరం):

దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పటిష్టమైన చర్యలు చేపడుతోందని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జోయల్ ఓరం స్పష్టం చేశారు. గురువారం మేడారం మహా జాతరను సందర్శించిన ఆయన, అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశ పురోగతిలో పది కోట్ల మందికి పైగా ఉన్న ఆదివాసీలు, గిరిజనులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. వారి సంక్షేమం కోసం మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా 20 వేల గిరిజన గ్రామాల అభివృద్ధికి రూ. 24 వేల కోట్లతో ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడబోమని మంత్రి జోయల్ ఓరం హామీ ఇచ్చారు. గిరిజన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రాష్ట్రంలో 23 ఏకలవ్య పాఠశాలలను రూ. 500 కోట్లతో ఆధునీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. ములుగులో ఏర్పాటు చేస్తున్న సమ్మక్కసారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ద్వారా ఈ ప్రాంత యువతకు అంతర్జాతీయ స్థాయి విద్యావకాశాలు లభిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని జాతీయ దినోత్సవంగా ప్రకటించడం గిరిజన జాతికి కేంద్రం ఇచ్చిన గౌరవమన్నారు.

# వనదేవతలకు వరాల మొక్కులు

మొదటిపేజీ తరువాయి

కదిలివచ్చింది. మహాజాతరలో తొలిఘట్టమైన వనదేవతలు గద్దెలపైకి చేరే ఘట్టాన్ని కనులారా వీక్షించేందుకు తరలివచ్చిన భక్తకోటితో కీకారణ్యం జనారణ్యమైంది. తొలిరోజు వనదేవతలిద్దరూ గద్దెలపైకి రావడం ఆద్యంతం సందడిగా సాగింది. మహాజాతరలో మొదటి రోజైన బుధవారం సారలమ్మ ఆగమనం జరగగా.. పగిడిద్దరాజు, గోవిందరాజులనూ గద్దెలపై కొలువుదీర్చారు. రెండో రోజైన గురువారం ఆదివాసీల ఇలవేల్పు సమ్మక్క చిలకలగుట్ట నుంచి గద్దెపైకి వచ్చింది. దీంతో మహాజాతరలో కీలక ఘట్టం అవిష్కృతమైంది. సమ్మక్క ఆగమనంతో జాతరకు పూనకం పుట్టింది. గురువారం సాయంత్రం సమ్మక్క తల్లిని చిలకలగుట్ట నుంచి సంప్రదాయ నృత్యాలు,అధికార లాంఛనాలతో ఊరేగింపుగా తీసుకురాగా, మరోవైపు భక్తులు జంపన్న వాగులో పుణ్యస్నానాలాచరిస్తూ ఎత్తుబంగారాలు,ఒడిబియ్యం సమర్పించారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.. అధికార లాంఛనాలతో సమ్మక్కకు స్వాగతం పలకగా జిల్లా ఎస్పీ గాల్లోకి పది రౌండ్లు కాల్పులు జరిపారు. సమ్మక్క పూజారులకు ఎదురువెళ్లిన జిల్లా కలెక్టర్ దివాకర వారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వాగతం పలికారు. తెలుగు రాష్ట్రాలు సహా,చత్తీస్ గఢ్ ,మహారాష్ట్ర, జార్ఖండ్ ఇతర రాష్ట్రాల నుంచి అశేష జనం తరలిరాగా.. వనదేవతల భక్తులతో మేడారం పోటెత్తింది. కోట్లాది భక్తుల ఇలవేల్పులైన సమ్మక్క, సారలమ్మకు జనం పసుపు, కుంకుమ,ఎత్తు బంగారాలు సమర్పిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా అత్యంత కోలాహలంగా మారింది. గురువారం భక్తుల సంఖ్య కోటి దాటిందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**నేడు గద్దెలపైకి వనదేవతలు..!**

వనదేవతలు సమ్మక్క, సారలమ్మలతో పాటు పగిడిద్దరాజు గోవిందరాజు మూడోరోజు శుక్రవారం గద్దెలపై భక్తులందరికీ దర్శనం ఇవ్వనున్నారు. గద్దెలపైన కొలువైన వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు పోటీపడతారు. తల్లులంతా ఒకే వేదికపై కనిపించడంతో భక్తులు ఆనందానికి అవధులు హద్దులు దాటనున్నాయి. కాగా రెండ్రోజులు భక్తుల పూజలందుకున్న తర్వాత వనదేవతలిద్దరూ రేపు తిరిగి అడవిలోకి వెళ్లిపోనున్నారు.

**మేడారం.. జిగేల్ !**

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారిని కనువిందు చేసేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, చర్యలు తీసుకున్నది. అక్కడ ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులతో మేడారం అంతా జిగేల్‌మంటోంది. ఎక్కడ చూసినా ఎల్ఈడీ స్క్రీన్స్, ఎగ్జిబిషన్స్, రంగుల రాట్నాలు దర్శనమిస్తున్నాయి. ఏర్పాటు చేసిన భారీ డిజిటల్ స్క్రీన్ లపై అధికారులు సమ్మక్క సారలమ్మ జీవిత చరిత్రను ప్రదర్శిస్తున్నారు.ఇందులో లేజర్ షో ఆకట్టుకుంటుందోంది.భక్తులు అక్కడి నైట్ విజువల్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.మేడారం భక్తుల కోసం వనదేవతలు కొలువుదీరి ఉన్న గద్దెల వరకూ ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జాతరకు అశేష జనం హాజరయ్యే అవకాశాలున్న నేపథ్యంలో 6వేల బస్సులు నడుపుతున్నామన్నారు.

**మహాజాతరకు ప్రముఖులు**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి,



కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం గురువారం మేడారం సమ్మక్క-సారలమ్మను దర్శించుకున్నారు. రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర డోలు-డప్పులతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో పూజారులు, అధికారులు కేంద్ర మంత్రులకు దర్శనం చేయించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులిద్దరూ అమ్మవార్లకు నిలువెత్తు బంగారం(బెల్లం) ఇచ్చారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, 75 కేజీల, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం తులాభారం 86 కేజీల బంగారాన్ని అమ్మవారికి సమర్పించుకున్నారు.

**డిప్యూటీ సీఎం, టీపీసీసీ దంపతులు...**

మేడారం మహా జాతరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కలు ఆదివాసీ సాంప్రదాయ కళాకారుల నృత్య ప్రదర్శన ద్వారా స్వాగతం పలికి సమ్మక్క, సారలమ్మ లకు నిలువెత్తు బంగారంతో అమ్మవార్లకు మొక్కులు సమర్పించి అనంతరం సమ్మక్క సారలమ్మ లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అలాగే భీమదేవరపల్లి మండలం ములకనూరు గ్రామంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతరలో మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ములకనూరు సమ్మక్క-సారలమ్మ జాతరను స్థానిక నాయకులు, భక్తులు ఐక్యంగా ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. జాతర సమయంలో అమ్మవార్లు గద్దెలపైకి వచ్చే వేళ ఫైరింగ్ సంప్రదాయం గతంలో కొనసాగిందని చెప్పారు. స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు డీజీపీ, సీపీతో చర్చించి ప్రభుత్వం ఆ సంప్రదాయాన్ని పునరుద్ధరించిందన్నారు. శుక్రవారం సాయంత్రం అమ్మవార్లకు స్వాగతంగా ఫైరింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.

# బీజేపీ బీసీ వ్యతిరేకి

మొదటిపేజీ తరువాయి

పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. 2011 లో రూ. 4500 కోట్ల తో కాంగ్రెస్ జనగణనలో ఏ తప్పు చేసిందో బీజేపీ కూడా అదే చేస్తోందని ఆరోపించారు. ఇప్పుడు రూ. 11వేల కోట్లతో చేపట్టబోయే జనగణనలో బీసీలను మోసం చేసే కుట్ర జరుగుతోంది. మమ్మల్ని గుర్తించటమే లేదంటే మేమంటే మీకు లెక్కలేనట్లే?భారతదేశంలో కుల వ్యవస్థ ఎంత కన్ఫ్యూజన్ గా ఉంటుందో మనందరికి తెలుసని చెప్పారు. ఓ కమ్యూనిటీ ఒక రాష్ట్రంలో ఒక కేటగిరిలో ఉంటే మరో రాష్ట్రంలో ఇంకో కేటగిరిలో ఉంటోందన్నారు. అలాంటిది 56 శాతం ఉన్న ఓబీసీ కమ్యూనిటీ విషయంలో ఎంత కన్ఫ్యూజన్ ఉంటుందో ఆలోచించాలని ప్రశ్నించారు. జనగణన చేసినప్పుడే ఏ వర్గం ఎంత ఉంది? వారికి బడ్జెట్, ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయన్నది తెలుస్తుందన్నారు. కులగణనకు కేంద్రం ముందుకు రావటంతో సంతోషించామన్న ఆమె.. ఎప్పుడైతే డాక్యుమెంట్ విడుదల చేశారో అప్పుడే కేంద్రం బుద్ధి బయట పడిందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక అగ్ర వర్ణాల్లోని పేదలకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఇస్తున్నారని చెప్పారు. వీళ్లు ఏ కేటగిరిలోకి వస్తారో అనేది ఈ కులం అనే కాలమ్ తో క్లారిటీ రాదన్నారు. బీజేపీ తెచ్చిన సెన్సస్ డాక్యుమెంట్ చాలా గందరగోళంగా ఉందనీ ఇదంతో ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని చెప్పారు. తెలంగాణలోనూ చర్చ జరిగి మన రాష్ట్ర అభిప్రాయాలను కేంద్రానికి ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణలో ఉన్న కులాలు వాటి కింద ఉన్న ఉపకులాల డేటాను తెలంగాణ జాగృతి తరఫున సేకరించి కేంద్రానికి పంపుతామని కవిత వెల్లడించారు. ఇందుకు అందరి మద్దతు కావాలని కోరారు. నిజానికి ఈ పని రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేయాలి కానీ అలా చేయడం లేదన్నారు. ఈ విషయంలో రాజకీయ పార్టీల పాత్ర చాలా కీలకంగా ఉంటుందని కానీ సెన్సస్ డాక్యుమెంట్ మీద బీఆర్ఎస్, కాంగ్రెస్, ఏమీ మాట్లాడటం లేదన్నారు. ఈ పార్టీలన్నీ ఈ విషయంలో తమ వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఫోన్ ట్యాపింగ్ కారకులను శిక్షించాల్సిందే

- జాగృతి అధ్యక్షురాలు కవిత
- ఎన్నికలు ఉన్నందునే కేసీఆర్ కు నోటీసులు

హైదరాబాద్, (ప్రజాస్వరం):

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బాధాకరమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దాని వెనక ఉన్న వారికి శిక్షపడాల్సిందేనని చెప్పారు. గురువారం జూబ్లీహిల్స్ లోని ఖాజా మెన్షన్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు ఉన్నందునే ప్రభుత్వం సిట్ అధికారులతో కేసీఆర్ కు నోటీసులు ఇప్పించిందన్నారు. ఈ కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా లేదన్నారు. ఈ కేసు విషయంలో ప్రభుత్వం ఉద్దేశం ఏంటో ఎవరికీ అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. విచారణను వేగవంతం చేసి... త్వరగా కేసును పూర్తి చేయాలని సిట్ అధికారులను కోరారు. అయితే ఫోన్ ట్యాపింగ్ నేరస్తులకు శిక్ష పడుతుందా.? లేదా.? అని వేచి చూడాల్సిందేనన్నారు.

# స్పీకర్ నుంచి పిలుపు రాలేదు



మొదటిపేజీ తరువాయి

చెప్పారు. ప్రస్తుతానికి తన లీగల్ టీమ్ ఈ వ్యవహారాన్ని చూసుకుందని వెల్లడించారు. గురువారం ఖైరతాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. స్పీకర్ కార్యాలయం నుంచి అందిన నోటీసులకు సంబంధించి తన తరపు న్యాయవాది ఇప్పటికే స్పందించారని తెలిపారు. స్పీకర్‌కు వివరణ ఇస్తూ లేఖ రాశారని చెప్పారు. అయితే ఆ లేఖలో ఏయే అంశాలను పొందుపరిచారనే విషయంపై తనకు పూర్తి అవగాహన లేదన్నారు. తమ తరపున వివరణ పంపినప్పటికీ, స్పీకర్ కార్యాలయం నుంచి ఇప్పటి వరకు తమకు ఎలాంటి జవాబు రాలేదని తెలిపారు. విచారణ ప్రక్రియకు సంబంధించి తాము పంపిన వివరణపై స్పీకర్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని దానం వివరణ ఇచ్చారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేయలేదని చెప్పారు. ఒకవేళ చేసినా వారి యాక్షన్‌కు తన రియాక్షన్ ఉంటుందని వ్యాఖ్యానించారు. తాను ఎన్నికలకు భయపడే వ్యక్తి కాదన్న దానం.. ఉప ఎన్నికలొచ్చినా గెలిచి తీరుతానన్నారు.



# అత్యంత ప్రమాదకర స్థితిలో మేడిగడ్డ బ్యారేజ్

మొదటిపేజీ తరువాయి

అత్యంత ప్రమాదకరమైన 'క్యాటగిరి 1' కింద వర్గీకరించినట్లు కేంద్రం స్పష్టం చేసింది. డ్యాంల భద్రతపై లోక్‌సభలో టిడిపి ఎంపీలు జి. లక్ష్మీనారాయణ, డాక్టర్ బైరెడ్డి శబరిలు అడిగిన ప్రశ్నలకు జలశక్తి శాఖ సహాయ మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2025 వర్షాకాలం తర్వాత నిర్వహించిన తనిఖీ నివేదికల ఆధారంగా దేశవ్యాప్తంగా మూడు డ్యాంలు తీవ్రమైన భద్రతా లోపాలతో ఉన్నట్లు గుర్తించగా, అందులో మేడిగడ్డ బ్యారేజ్ ఒకటి.

నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (NDSA) సేకరించిన సమాచారం ప్రకారం, దేశంలో 50 ఏళ్లు పైబడిన పాత డ్యాంలు మొత్తం 1,681 ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. డ్యాంల భద్రతా చట్టం 2021 నిబంధనల ప్రకారం, ప్రతి డ్యాం యజమాని ఏటా వర్షాకాలానికి ముందు, వర్షాకాలం తర్వాత తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో 2025 సంవత్సరంలో వర్షాకాలం కంటే ముందు 6,524 డ్యాంలను, వర్షాకాలం తర్వాత 6,553 డ్యాంలను అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల ఆధారంగా డ్యాంల మరమ్మతుల అత్యవసరాన్ని బట్టి మూడు విభాగాలుగా విభజించారు. ఇందులో 'క్యాటగిరి 1' అంటే అత్యంత తీవ్రమైన లోపాలు ఉండి, వెంటనే చర్యలు తీసుకోకపోతే అవి వైఫల్యానికి దారితీసే ప్రమాదం ఉందని అర్థం. మేడిగడ్డ బ్యారేజ్‌తో పాటు ఉత్తరప్రదేశ్ లోని లోయర్ ఖజూరీ డ్యాం, జార్ఖండ్ లోని బొకారో బ్యారేజ్‌లు కూడా ఈ ప్రమాదకర విభాగంలో ఉన్నాయి. లోయర్ ఖజూరీ మరియు బొకారో బ్యారేజ్‌లను పునరావాసం, భద్రతా పెంపు కోసం 'డ్యామ్ రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్' ఫేజ్2 కింద చేర్చినట్లు కేంద్రం తెలిపింది. అయితే మేడిగడ్డ బ్యారేజ్ విషయంలో, దాని నిర్మాణ సమగ్రతను కాపాడేందుకు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సిఫార్సు చేసిన వివిధ నివారణ, ఉపశమన చర్యలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి వివరించారు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 19 రాష్ట్రాల్లోని 736 డ్యాంల పునరుద్ధరణ కోసం 10,211 కోట్ల రూపాయల అంచనాతో డ్రిప్ (DRIP) ఫేజ్ II మరియు III పథకాలను అమలు చేస్తోంది. డిసెంబర్ 31, 2025 నాటికి ఈ పథకం కింద 2,029 కోట్ల రూపాయల వ్యయం చేసినట్లు కేంద్రం వెల్లడించింది. డ్రిప్ ఫేజ్II కింద తెలంగాణ రాష్ట్రానికి 100 కోట్ల రూపాయల నిధులను కేటాయించినట్లు బడ్జెట్ వివరాల్లో పేర్కొన్నారు. పాత డ్యాంల భద్రతను పర్యవేక్షిస్తూ, ప్రమాదాలను నివారించేందుకు కేంద్రం నిరంతరం రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటున్నట్లు మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి తన సమాధానంలో పునరుద్ఘాటించారు.

# కేసీఆర్ కు నోటీసుల వెనక రాజకీయ దురుద్దేశం లేదు

మొదటిపేజీ తరువాయి

అవసరమైతే ఎవరికైనా నోటీసులు ఇచ్చే అధికారం సిట్‌కు ఉందన్నారు. గురువారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉద్యమ నాయకుడిగా మాజీ సీఎం కేసీఆర్ అంటే తమకు గౌరవం ఉందని చెప్పరు. అయితే గత ప్రభుత్వ హయాంలో జరిగిన ట్యాపింగ్ ఉదంతంలో ఎవరెవరి భాగస్వామ్యం ఉందనేది నిగ్గు తేలాల్సి ఉందన్నారు. అధికారుల ప్రమేయం మాత్రమే కాకుండా అప్పటి సీఎం, మంత్రుల ఆదేశాలు లేకుండా ఇంతటి భారీ స్థాయి ఉల్లంఘనలు జరగవని ఆయన అభిప్రాయపడ్డారు. సిట్ దర్యాప్తు పూర్తి స్థాయిలో జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన చెప్పారు. ఇది కేవలం చట్టపరమైన ప్రక్రియ అని, బాధ్యులెవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని వెల్లడించారు. కాగా ఈ కేసులో సిట్ అధికారులు కీలక అధికారుల అరెస్టులు, వాంగ్మూలాలు సేకరించిన నేపథ్యంలో.. విచారణ వేగవంతమై తర్వాత ఎవరికి నోటీసులు అందబోతున్నాయనే అంశం రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతోంది.



# కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యలను ఈటల ఈ సందర్భంగా గుర్తు చేశారు. అభివృద్ధికి నిధులే లేకపోతే మున్సిపల్ ఎన్నికల్లో మీ పార్టీని గెలిపించినా ఏం లాభమని ఎద్దేవా చేశారు. గురువారం అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఈటల.. కాంగ్రెస్ పాలనపై విమర్శల వర్షం కురిపించారు. రెండున్నరేళ్ల క్రితం రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేయలేదనీ, పాత పెన్షన్లు పెంచలేదన్నారు. నిరుద్యోగభృతి ఇస్తానన్న మాజీ సీఎం కేసీఆర్... సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. ప్రజల దీవెనలతో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తాము గెలిచాం తప్ప అభివృద్ధికి



ఒక్క రూపాయి తమ చేతిలో లేదంటున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసినా ప్రయోజనం లేదన్నారు. రాష్ట్రంలో ఇద్దరి దోపిడీ పాలన చూశారన్న ఈటల ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఒక్క బీజేపీ మాత్రమే రాష్ట్రానికి నిధులు తీసుకు వస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే స్మార్ట్ సిటీల పేరుతో డబ్బులు తీసుకు వస్తామని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్ లో నిర్మిస్తున్న ఫ్లైఓవర్లన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయన్నారు. రైల్వే స్టేషన్ లో ఆధునీకరణ మోడీ తోనే సాధ్యమైందన్నారు.

# కేసీఆర్ కు నోటీసులు దుర్మార్గపు చర్య




- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- విచారణ పేరిట ప్రతీకారం
- అసమర్థ కాంగ్రెస్ కు ప్రజలే బుద్ధి చెబుతారు

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడం దారుణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరని చెప్పారు. ప్రత్యేక ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని కేటీఆర్ ఖండించారు. ఈ మేరకు గురువారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. అడ్డగోలు హామీలు... అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే విచారణల పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పెద్దలు, సిట్ అధికారులు చెబుతున్నట్లు ఫోన్ ట్యాపింగ్ పేరిట జరుగుతున్నది విచారణ కాదన్నారు. ఇది ముమ్మాటికీ అధికార పార్టీ ప్రతీకార చర్య అన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే ప్రతిపక్ష నేతలను వేధిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తామన్న కేటీఆర్.... తెలంగాణ చరిత్రను విచారణలతో కాదు.. ప్రజల తీర్పుతోనే రాస్తారనే విషయాన్ని కాంగ్రెస్ నేతలు గ్రహించాలన్నారు. తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్ అన్నారు. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు వంటి పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ కేసీఆర్ అని కొనియాడారుబు

# కేసీఆర్‌కు సిట్ పిలుపు




**మొదటిపేజీ తరువాయి**

మరో ప్రాంతాన్ని సూచించవచ్చునని ఆ నోటీసుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఉన్న సందేహాలు, ఆధారాలపై వివరణ ఇవ్వాలని సిట్ అధికారులు ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ అగ్రనేతలను సిట్ విచారించింది. మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ ఎంపీ సంతోష్ రావులను ఇప్పటికే సిట్ అధికారులు ప్రశ్నించారు. వీరి నుంచి సేకరించిన వివరాలు, అలాగే ప్రస్తుతం జైలులో ఉన్న పోలీసు అధికారుల వాంగ్మూలాల ఆధారంగా కేసీఆర్‌ను విచారించాల్సిన అవసరం ఉందని సిట్ భావిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో నిఘా పరికరాల వినియోగం, రాజకీయ నేతల ఫోన్ల నిఘాపై ప్రధానంగా ఈ విచారణ సాగనున్నది. ఇదీలా వుంటే సిట్ అధికారులు.. కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి. రాజకీయ కక్ష సాధింపుతోనే కాంగ్రెస్ సర్కార్ నోటీసులు జారీ చేసిందని ఆరోపిస్తున్నారు. మరోవైపు నేటి సిట్ విచారణకు కేసీఆర్ సహకరిస్తారా..? లేదా..? ఒకవేళ సహకరిస్తే సిట్ అధికారులు ఆయనపై ఎలాంటి ప్రశ్నలు సంధిస్తారు.? వాటికి కేసీఆర్ ఎలాంటి సమాధానాలు ఇస్తారు? కేసీఆర్ విచారణ తర్వాత సిట్ ఎలాంటి చర్యలు తీసుకోబోతోంది...? అనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

**అసలేంటీ ఫోన్ ట్యాపింగ్ కేసు ..?**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తలు, పౌరుల ఫోన్లను నిబంధనలకు విరుద్ధంగా పర్యవేక్షించారనే ఆరోపణలపై ఈ కేసు సాగుతోంది. ఇంటెలిజెన్స్ విభాగంలోని ఎస్ఐబీ టీం ద్వారా రాజకీయ ప్రయోజనాల కోసం, ఎన్నికల సమయంలో నిధుల తరలింపును గమనించేందుకు సుమారు 1200 మందికి పైగా అక్రమ నిఘా ఉంచినట్లు దర్యాప్తులో వెల్లడైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత సాక్ష్యాధారాలను రూపుమాపేందుకు హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటికే డీఎస్పీ ప్రణీత్ రావుతో పాటు పలువురు ఉన్నత స్థాయి పోలీస్ అధికారులను సిట్ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ విచారణ మాజీ సీఎం కేసీఆర్ సహా కీలక రాజకీయ నేతల చుట్టూ తిరుగుతోంది.

**భగ్గుమన్న గులాబీ శ్రేణులు..**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కు సిట్ నోటీసులివ్వడాన్ని బీఆర్ఎస్ తో పాటు.. ఆ పార్టీ విద్యార్థి అనుబంధ విభాగం బీఆర్ఎస్వీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో విద్యార్థి విభాగం నాయకులు సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఓయూలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మాజీ సీఎం, ఉద్యమ నేత కేసీఆర్‌కి నోటీసులు ఇవ్వడం అంటే.. తెలంగాణ ప్రజలకు ఇవ్వటమే అని ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నేతలు సిట్‌పై మండిపడ్డారు. తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయని వ్యక్తి కేసీఆర్.. అలాంటి వ్యక్తిని రాజకీయ లబ్ధి కోసం సిట్ నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. తెలంగాణ భవన్‌కు చేరుకున్న బీఆర్ఎస్ నేతలు రోడ్డుపై నిరసన తెలిపారు. భవన్ దగ్గరలోని అగ్రసేన్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ప్రభుత్వానికి, సీఎంకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# రాజకీయ కక్షతోనే కేసీఆర్ కు నోటీసులు



- మాజీ మంత్రి హరీశ్ రావు
- ప్రజావ్యతిరేకత నుంచి తప్పించుకునేందుకే సర్కార్ సిట్ డ్రామా

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో సిట్ అధికారులు మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం వెనక రేవంత్ సర్కార్ రాజకీయ కుట్ర దాగి ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. రిపాలన చేతకాక ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు, సింగరేణి బొగ్గు కుంభకోణం మరకల నుంచి దృష్టి మళ్లించేందుకు సిట్ పేరుతో నోటీసులు జారీ చేయడం రేవంత్ రెడ్డి చిల్లర, చౌకబారు రాజకీయాలకు పరాకాష్ట అంటూ మండిపడ్డారు. కేసీఆర్‌కు నోటీసులు జారీపై గురువారం ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. తెలంగాణ జాతి పిత, కోట్లాది మంది ప్రజల ఆరాధ్యుడు కేసీఆర్ అన్నారు. రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్ద కాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ పై బురద చల్లాలని ప్రయత్నించడం సూర్యునిపై ఉమ్మి వేయడమేనని వ్యాఖ్యానించారు. ఇలాంటి రాజకీయ వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందవచ్చని భావించడం రేవంత్ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. కేసీఆర్ చరిత్రను సృష్టిస్తే... రేవంత్ రెడ్డి ఆ చరిత్రను మలీనం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. అధికారం శాశ్వతం కాదు.. అహంకారం అంతకంటే కాదని అన్నారు. తెలంగాణ సమాజమంతా కేసీఆర్ వెంటే ఉందని, కాంగ్రెస్ రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదని, ప్రజలే బుద్ధి చెబుతారని హరీశ్ రావు చెప్పారు.

# మహనీయులూ.. మన్నించండయ్యా

- రెండేళ్లుగా స్టోర్‌రూమ్‌లోనే జాతీయ నేతల చిత్రపటాలు

**కరీంనగర్,జనవరి 29 (ప్రజాస్వరం):**

చిగురుమామిడి మండలంలోని గునుకులపల్లె నూతన గ్రామపంచాయతీకి అందజేసిన 30 మంది మహనీయుల చిత్రపటాలు రెండేళ్లుగా స్టోర్‌రూమ్‌లోనే మూలుగుతున్నాయి.గ్రామపంచాయతీ ప్రారంభ సమయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటాలను అందజేశారు. అయితే ఇప్పటివరకు వాటిని గోడలపై ఏర్పాటు చేయకపోవడం విమర్శలకు దారి తీస్తోంది.గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూడా చిత్రపటాలను బయటకు తీయకపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇది జాతీయ నేతల పట్ల అవమానకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## ర్యాలీలకు, లౌడ్ స్పీకర్లకు, పబ్లిక్ మీటింగ్స్ లకు అనుమతి తప్పనిసరిగా అనుమతి



- సహాయ జిల్లా ఎన్నికల అధికారి యోగేష్..

**శంకర్ పల్లి జనవరి 29(ప్రజాస్వరం):**

శంకర్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తప్పనిసరిగా క్యాంపెనింగ్, పబ్లిక్ మీటింగ్స్, ర్యాలీలు, లౌడ్ స్పీకర్లకు, ఎన్నికల క్యాంపెనింగ్ కొరకు అవసరమైన వాహనాల అనుమతులకు పోలీస్ శాఖ, పురపాలక సంఘం నుండి అనుమతులు పొందాలని సహాయక జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ యోగేష్ గురువారం ఒక ప్రకటనతో తెలిపారు.

## భువనగిరి కొత్త డీఎస్పీగా రవీందర్ బాధ్యతలు



**వలిగొండ,జనవరి 29(ప్రజాస్వరం):**

భువనగిరి నూతన డీఎస్పీగా బి.రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఏసీపీగా పనిచేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో హైదరాబాద్ ఏసీపీగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ లో మున్సిపల్ మేయర్ చైర్మన్లు అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటాము



- దేగల

**వలిగొండ,జనవరి 29(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ కార్యాలయం లో సమావేశం లో తెలంగాణా లో మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ చైర్మన్ లు అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పతకాలు ప్రజల లోకి వెళ్లి అందరికి తెలియ చేయాలి అని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్ అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అధికారుల నిర్లక్ష్యం



- బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలి

**వలిగొండ,జనవరి 29(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు సక్రమంగా రావడం లేదు అని లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు కారణం తెలియకుండా బిల్లులు ఆపుతున్నారు .హౌసింగ్ ఏఈ ని అడిగితే సరియైన సమాధానం చెప్పడం లేదు .ఉదాహరణకు అరూరు గ్రామంలో పోలేపాక అండాలు , భర్త చెమ్మయ్య,ఒక్క బీస్ మెంట్ బిల్లు ఒక లక్ష మాత్రమే వచ్చింది. గోడల బిల్లు రాలేదు స్లాబ్ బిల్లు రాలేదు ఇప్పటికీ మూడు నెలలు గడిచి పోయిన ది ఏఈ ని అడిగితే సమాధానం లేదు పై అధికారులను అడిగితే ఏఈ కి చెప్పండి అంటున్నారు .బ్యాంకు రిపోర్టు అడిగితే అధికారులకుఇచ్చినారు ఇప్పటికైనా అధికారులు మీ నిర్లక్ష్యం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు తేకండి ప్రజల ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు సకాలంలో చెల్లించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ప్రజలు కోరుకుంటున్నారు .

## ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు.



- కలెక్టర్ నారాయణ రెడ్డి వెల్లడి.

**రంగారెడ్డి, జనవరి 29(ప్రజాస్వరం):**

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయడం జరిగినదని, ఎన్నికలకు సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, ఈ కంట్రోల్ రూమ్ లో (24) గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, పిర్యాదులను రికార్డ్ చేస్తూ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు మున్సిపల్ ఎన్నికలు 2026కు సంబంధించి ఫిర్యాదుల కై ఈ టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

**వివరాలు.**

1. ఆమన్ గల్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 9032305567
2. చేవెళ్ళ కంట్రోల్ రూమ్ నెంబర్ : 9493321468
3. ఇబ్రహీంపట్నం కంట్రోల్ రూమ్ నెంబర్ : 9032123653
4. మొయినాబాద్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 7661097839
5. షాద్ నగర్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 9182403236
6. శంకర్ పల్లి కంట్రోల్ రూమ్ నెంబర్ : 7386755646

# మాకు దారి ఇప్పించండీ సార్

- ఎమ్మార్వో, సీఐ లకు ఫిర్యాదు.
- మీ పూర్వీకులా బ్రతకండీ.
- బీసీలు చెప్పినట్టు ఎస్సీలు వినాలని హుకూం
- నాగర్‌గూడలో రగులుతున్న కుల వివక్ష

**చేవెళ్ల, జనవరి 29(ప్రజాస్వరం):**


ఎస్సీ, ఎస్టీ చట్టాలు ఎన్ని తెచ్చినా.. కొత్త చట్టాలు ఎన్ని తెచ్చిన దళితులను నేటి సమాజంలో కుల వివక్ష రగులుతూనే ఉంటుంది. అందరం అన్నాదముళం, నీ వంట్లో పారేదే రక్తమే.. నా వంట్లో పారేదీ రక్తమే అన్న మాటలు దళితులను పొంగించడానికే అన్న మాటలు రంగారెడ్డి జిల్లా షాబాద్ మండంలోని నాగర్‌గూడ గ్రామంలో రుజువైంది. పూజలు చేసుకుంటాం అంటామన్న, గుడిలోకి వెళ్లనివ్వకుండా కులంహారంతో గొడవకు దిగుతున్నారు.

**అసలు కథా**

ప్రతీ ఏటా బోనాల పండక్కూ అందరం కలిసి, అమ్మవారికి బోనాలు అర్పించుకుందామంటే బీసీలు మాత్రం మీ బోనాలు మా బోనాలు కలవకూడదని, మీరు వేరు మేము వేరు అని గతంలో మీ పెద్దలు ఎలా బ్రతికే వారని, మాతో ఎంత దూరంగా ఉండే వారు మీరు ఆ తెలివి లేకుండా పోయిందా అని కులం అహాకారం చూపిస్తున్నారు. మీ కల పిచ్చి మీకు.. మా దేవ దేవతల భక్తి మాకు అని ప్రత్యేంగా దారి వేసుకుంటే బీసీలు అడ్డగిస్తున్నారని నాగర్‌గూడ దళిత యువకులు సబందింత అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు.

**మాకు దారి కావాలి**

బోనాలు చేసుకుని అమ్మవారికి అర్పించుకోవాడానికి వారి దారిలో కాకుండా ప్రత్యేకంగా, అనుకూలంగా నూతనంగా దారి వేసుకోవాడానికి దారి కావాలని షాబాద్ ఎమ్మార్వో, షాబాద్ సీఐలకు ఫిర్యాదు చేసినట్లు ఆ గ్రామ దళిత యువకులు అంటున్నారు.



# బాధితులకు ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్ కాపీ....

**మెదక్ జనవరి 29 (ప్రజా స్వరం)**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ నూతనంగా ప్రారంభించిన సి -మిత్ర అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ సీఐ మహేష్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా లోనే మొదటి సారిగా మెదక్ పట్టణంలో పట్టణ సీఐ మహేష్ సి మిత్ర అప్లికేషన్ ద్వారా దివ్యంగురాలైన మహిళ ఇంటి వద్ద ఫిర్యాదు తీసుకుని ఎఫ్ఐఆర్ కాపీ నీ అందజేశారు. ఈ సి మిత్ర అప్లికేషన్ లో వృద్ధులు, ఎస్సీ/ఎస్టీ కేసు బాధితులకు, పోక్సో కేసు బాధితులకు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్ళి దరఖాస్తు తీసుకోవాలని అన్నారు.



# 21 ఏళ్ల యువతి నామినేషన్ దాఖలు....

- **21 ఏళ్ల యువతి నామినేషన్ దాఖలు....**

**మెదక్ జనవరి 29 (ప్రజా స్వరం)**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మెదక్ మున్సిపల్ కార్యాలయంలో రెండవ రోజు నామినేషన్లు ప్రక్రియ కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో 21 సంవత్సరాల యువతి నామినేషన్ దాఖలు చేసింది. 17 వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా గోద వైష్ణవి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత రాజకీయాలకు రావాలని వార్డు అభివృద్ధి చేస్తానని అన్నారు. వార్డు లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.



# సేవ చేసే అభ్యర్థులనే ఎన్నుకోవాలిఎంపీ ఈటెల

**మేడ్చల్, (ప్రజాస్వరం)**

డబ్బులు, ప్రలోబాలు, మద్యం ఉన్నపటికీ కూడా మానవాడేవడో పనిచేసే వాడెవడో గుర్తించి ప్రజలు కౌన్సిలర్ అభ్యర్థులుగా గెలిపించుకోవాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల తరపున నామినేషన్ దాఖలు చేసేందుకు భరత్ బైబిల్ కాలేజీలోని నామినేషన్ కేంద్రానికి అభ్యర్థుల తరపున మద్దతుగా వచ్చారు. 10వ వార్డు గౌరయ్య గారి సుప్రియ శ్రీనివాస్ గౌడ్, 16 దొంగల జగదీశ్వర్ రెడ్డి, 17 ప్రవీణ్ ముదిరాజ్, 21 ఉషిగారి గిరిబాబు లు mp ఈటల రాజేందర్ తో కలిసి రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్,గుండ్ల పోచంపల్లి కౌన్సిలర్ మల్లికార్జున్,శ్రీ రంగవరం గ్రామ బీజేపీ పార్టీ అధ్యక్షుడు భూపాల్ ,బిజెపి నాయకులు వెంకట్ ముదిరాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ వేసిన పల్లెర్ల జ్యోతి గుప్తా.......

**తూప్రాన్ జనవరి 29( ప్రజా స్వరం)**

తూప్రాన్ మున్సిపాలిటీలోని 6వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా గురువారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. గీతా మందిర్ నుండి మహిళలు , యువకులు , వార్డు నాయకులు ర్యాలీ గా వచ్చి నామినేషన్ వేశారు.గత మున్సిపల్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి విజయం సాధించి సీసీ రోడ్లు , డ్రైనేజి నిర్మాణం చేయించి కొత్త గా సీసీ రోడ్లకు భూమి పూజ చేశాం అని ఆమె అన్నారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో అభివృద్ధి కి సహకరించ లేదని ఇప్పుడు కాంగ్రెస్ అధికారం లో ఉందని ప్రత్యేక నిధులతో అన్ని కాలనీ లలో పూర్తి స్థాయి లో అభివృద్ధి చేస్తాం అని జ్యోతి తెలిపారు.




# పల్లె ప్రగతికి నూతన పాలకవర్గాలు కృషి చేయాలి

**కరీంనగర్/ హైదరాబాద్( ప్రజాస్వరం)**

తెలంగాణ పల్లె పాలనలో కొత్త పాలక మండళ్లు ప్రమాణ స్వీకారం చేశాయి. ప్రజాస్వామ్యబద్ధమైన నూతన పాలక వర్గాలు( గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు) కొలువు తీరాయి.2 ఏళ్ల తర్వాత గ్రామ పంచాయతీలకు పూర్వవైభవం వచ్చింది. గ్రామ రాజకీయాలలో కొత్త అధ్యాయం మైదలైంది. ప్రజలు ఎన్నుకున్న స్థానిక పాలకులు అధికారంలోకి వచ్చారు.

**పల్లెలో పాలన బాధ్యతలు స్వీకరించిన పాలకులు**

మహాత్మా గాంధీ భావించిన గ్రామ స్వరాజ్య సాధన సహకారం కావాలంటే గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామాన్ని స్వయం సమృద్ధి దిశగా అభివృద్ధి చేయాలి. గ్రామాల అభివృద్ధిపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది. గ్రామాన్ని అన్ని రంగాల్లో స్వయం స్వమృద్ధి దిశగా తీర్చిద్దిదాలి.గ్రామఆర్థికపోషకత్వానికి పెద్దపీట వేయాలి. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత నూతన సర్పంచులు వార్డు సభ్యులు పై ఉంది.

**గ్రామ పాలనలో పారదర్శనికత పాటించాలి**

గ్రామపాలనలో పారదర్శనికతను పాటించాలి. గ్రామనిధులు ఖర్చులు ప్రజలందరికీ తెలిసేలా నోటీసు బోర్డుపై ప్రకటించాలి.

**గ్రామపంచాయతీ పేరున వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలి**

గ్రామపంచాయతీ పేరున వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసి వార్డు సభ్యులకు గ్రామంలోని కుల సంఘాల బాధ్యులకు తల్లుల కమిటీ సభ్యులకు అంగన్వాడీ కేంద్రాలకు నీటి సంఘాల బాధ్యులకు వివిధ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు తెలిసే విధంగా వాట్సాప్ గ్రూప్ ను నిర్వహించాలి. వాడవాడలా ఉన్న సమస్యలను గ్రామ సర్పంచ్ కు పాలకవర్గానికి గ్రామ కార్యదర్శికి తెలిసే విధంగా నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

**వనరుల వినియోగం _ఆర్థిక స్వయం సమృద్ధి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వివిధ గ్రామాభివృద్ధి పథకాల కు వస్తున్న నిధుల యొక్క లెక్కలు పథకాలలో పథకాలకు అర్హులైనటువంటి ప్రతి ఒకరికి ఫలితం చెందే విధంగా చూడాలి గ్రామీణ స్వయం సమృద్ధి కొరకు పాటుపడాలి గ్రామాల్లో లభించే వనరులను ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలి .సంపదను ఉత్పత్తి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి .పంచాయతీలు స్థానిక వనరుల ను వినియోగించి ఆదాయాన్ని పెంచుకోవాలి .

**వ్యవసాయం అనుబంధ రంగాల అభివృద్ధి**

గ్రామంలో నీటి సంఘాలు రైతు సంఘాల ద్వారా నేలల తీరును బట్టి పంటలు పండించే విధానాలపై ఆధునిక సేద్య పద్ధతులపై సేంద్రియ వ్యవసాయ విధానాలపై వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సభలు సమావేశాలు అవగాహన శిబిరాలు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉత్పాదకతను పెంచి రైతాంగ ఆర్థిక సంక్షేమానికి దోహద పడే పలు ప్రాజెక్టులను నిర్వహించడం. కోళ్ల పెంపకం పశుగణాభివృద్ధి గొర్రెల పెంపకం కోళ్ల పెంపకం పాల ఉత్పత్తి మల్బరీ తోటల పెంపకం ఉద్యానవనాల పెంపకం పూల తోటలు పండ్ల తోటల పెంచడంలో రైతులకు ఆధునిక శిక్షణ సౌకర్యాలను కల్పించడం ద్వారా గ్రామ ప్రజల ఆదాయాలను ఉపాధిని సృష్టించే ఉత్పత్తి ఉత్పాదక ఆర్థిక కార్యక్రమాలను పెంచే పథకాల అమలుకు కృషి చేయాలి

**భూసార పరిరక్షణ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం**

ఉపాధి హామీ పథకాల అమలు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మున్నగునవి ప్రోత్సహించడం గ్రామీణ వికాసం కోసం అభివృద్ధి పథకాలను సూక్ష్మ స్థాయి ప్రణాళికల రూపకల్పన చేయాలి.

**గ్రామీణ కుటీర పరిశ్రమల ప్రోత్సాహం**

స్థానిక కుటీర పరిశ్రమల స్థాపన చేతివృత్తుల ఆదరణ వాటి ఉత్పత్తులను ప్రోత్సహించడం మార్కెటింగ్ సౌకర్యాలు కల్పన ద్వారా ఆర్థిక పరిపోషకత్వానికి స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా ప్రోత్సహించాలి.

**గ్రామంలో మౌలిక సదుపాయాల ఏర్పాటు**

గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేయాలి. రక్షిత మంచినీటి పథకాన్ని ప్రతి ఇంటికి చేర్చాలి .పారిశుధ్యం గ్రామంలో 100% బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా ఉంచాలి. వీధి దీపాల కోసం విద్యుచ్ఛక్తి పై ఆధారపడకుండా సోలార్ విద్యుత్ శక్తిని సమకూర్చుకోవాలి.

విద్య ఆరోగ్య రంగాలను అభివృద్ధి చేయాల. ప్రజలకు ఇమ్యూనిటి ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచాలి. ప్రతి నెలకు ఒక సారి ఆరోగ్య నిపుణుల ద్వారా ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి.ఆరోగ్య వసతులను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

**పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి**

నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామంలో పర్యావరణ రక్షణకు పాటుపడాలి. పర్యావరణ రక్షణ కొరకుమొక్కలు నాటడం. నర్సరీల పెంపకం హరితహారం చెరువుల పునరుద్ధరణ ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల భూగర్భ జలాలపెంచడం .

**సామాజిక ఐక్యత కు పాటుపడాలి,**

గ్రామసభను క్రమం తప్పకుండా నిర్వహించడం నూతన సర్పంచి వార్డ్ మెంబర్లు సామాజిక బాధ్యతా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పథకాలనురూపొందించాలి.

**గ్రామ ఐక్యతకు అభివృద్ధికి పాటుపడాలి**

కొత్తగా కొలువు తీరిన గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డ్ సభ్యులు కుల మత రాజకీయాల కతీతంగా గ్రామ ఐక్యత కొరకు పాటుపడాలి. సర్పంచ్ గ్రామ అభివృద్ధికి ఒక విజనరీగా వ్యవహరించాలి. అప్పుడే నిజమైన గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుంది.

**గ్రామీణ స్వచ్ఛత_ ప్రజల భాగస్వామ్యం**

గ్రామీణ స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి. తడి పొడి చెత్తకు ప్రత్యేక ఏర్పాటు చేయాలి. చెత్తను రోడ్డుపై వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి .గ్రామంలో ఉన్న ప్రజలు పన్నులు చెల్లించే విధంగా వారిలో సామాజిక బాధ్యతను మోటివేట్ చేయాలి. ఇంటి పన్ను నీటి పన్ను సకాలములో చెల్లించిన వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

ఆదాయం పెంచుకునే అంశాలను నిర్లక్ష్యం చేయరాదు. వచ్చిన ఆదాయంతో మౌలికసౌకర్యాలను విస్తరించాలి .

**సామాజిక ఆస్తులను రక్షించాలి**

గ్రామంలోని సామాజిక ఆస్తులు రక్షించాలి .అడవులు గుట్టలు చెరువులు బడులు పార్కులు మున్నగు వాటిని రక్షించాలి.

**"నా గ్రామం నా బాధ్యత అనేది నినాదం "కాకుండా విధానం కావాలి**

నా గ్రామం నా బాధ్యత అనేది నినాదం కాకుండా ప్రజల జీవన విధానంగా రూపకల్పన చేయాలి. గ్రామం నాది అనే మానసిక భావన పౌరులందరిలో కలగాలి.

ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ప్రజలు శ్రమదానంతో గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుకు రావాలి.

కమిటీలలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలి విద్యా కమిటీ ఆరోగ్య కమిటీలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలి. నా గ్రామం నా బాధ్యత అనేది నిదానంగా కాకుండా పౌర విధానంగా కొనసాగాలి. అభివృద్ధి కాంక్ష ప్రజల్లో కల్పించినప్పుడే గ్రామీణ స్వరాజ్యం సిద్ధిస్తుంది. అప్పుడే గ్రామీణ అభివృద్ధి జరుగుతుంది. కాబట్టి అంకితభావంతో అభివృద్ధి దిశగా కొత్త సర్పంచులు నూతన విధానాలతో గ్రామీణ అభివృద్ధిలో నూతన ఉరవడితో పాలనను ప్రారంభిస్తారని ఆశిద్దాం.

పల్లెల్లో పేరుకుపోయిన సమస్యలు పారిశుధ్యం తాగునీటి డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరిచి రాబోయే వేసవి కాలం నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి తక్షణమే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంలో విజయం సాధిస్తాయని ఆశిద్దాం.

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**తెలంగాణ ఎద్యుకేషన్ ఫోరం**
**కరీంనగర్**
**9440245771**



# వికారాబాద్ జిల్లాలో నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

- **తాండూరు మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి సూచనలు**
- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**తాండూరు, జనవరి 29(ప్రజా స్వరం):**

వికారాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలలో ప్రభుత్వ ఉద్యోగులు నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గురు వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు. 1 నుండి 36 వార్డులు 12 కౌంటర్లు, 12 మంది ఆర్ ఓ లు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్లు దాఖ లు చేసే విషయంలో అభ్యర్థు లకు అవసరమైన సహకారం అందించాలని, ఏమైనా సందేహాలు ఉంటే సొంత నిర్ణయం తీసుకోకుండా పై అధికారులను సంప్రదించాలని సిబంది కి సూచించారు. నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్ తో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ జిల్లా లో మొత్తం 100 వార్డ్స్, 261 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం తో పాటు 54 సమస్యా త్మ క లొకేషన్ లు గుర్తించి పూర్తి స్థాయి లో పోలీస్ బందోబస్తూ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్ ఓ లు, ఓ ఆర్ ఓ లు 20% అదనంగా సిబ్బంది ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల నియమావళి పక్కాగా అమలయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధు సూదన్ రెడ్డి, సి ఐ శివ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయి..

**నార్సింగి, జనవరి 29 ( ప్రజా స్వరం )**

నార్సింగ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మూడు రోజులపాటు నిర్వహించే సీఎం కప్ 2025 26 సంబంధించిన క్రీడా పోటీలను ఎంపీడీవో ప్రీతి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, క్రీడా పోటీలకు హాజరైన అతిథులను విద్యార్థులు మార్చ్ ఫస్ట్ నిర్వహిస్తూ ఘన స్వాగతం పలికారు, వాలీబాల్ క్రీడలు టాస్ వేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు, విద్యార్థులు వేసిన సీఎం కప్పు ముగ్గు వద్ద తహసిల్దార్ గ్రేస్ బాయ్ స్థానిక సర్పంచ్ సుజాత మల్లేశం గౌడ్ మండల విద్యాధికారి గంగాబాయ్ ఉపసర్పంచ్ రాజేందర్ రెడ్డిలు బెలూన్ లు ఎగరవేసి క్రీడలను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని క్రీడాకారులు స్నేహ సంబంధాలను పెంపొందించుకోవడానికి క్రీడలు అవసరమని ఎలాంటి గొడవలకు తావివ్వకుండా క్రీడా పోటీలలో పాల్గొనాలని వారు తెలిపారు మండల స్థాయి గెలిచిన క్రీడాకారులను డివిజన్ స్థాయిలో డివిజన్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని వారన్నారు, జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రథమ కనపరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించి రాబోయే ఒలంపిక్ క్రీడలను విద్యార్థులను పంపించడం జరుగుతుందని వారు సూచించారు, ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు కూడా చాలా అవసరమని క్రీడల వల్ల మానసిక ఒత్తిడి తగ్గి చదువులో బాగా రాణించడం జరుగుతుందని క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులుగా విద్యార్థులు ముందుకు సాగుతారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిచంద్రన్, తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛ భారత్ తోనే సమాజ శ్రేయస్సు

**కరీంనగర్ / హైదరాబాద్ (ప్రజాస్వరం) :**

భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాలు ఐనప్పటికి' రాజ్యాంగ లక్ష్యాలు నెరవేర్చడంలో కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాలు పరిశుభ్రతకు పెద్దపీట వేశాయి. . దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచంలో పారిశుధ్యం ప్రముఖ పాత్ర పోషిస్తుందని వంద సంవత్సరాల క్రితం పారిశుధ్యం' పరిశుభ్రత స్వచ్ఛత ప్రజా ఉద్యమానికి గాంధీజీ పిలుపునిచ్చారు. బాపూజీ ఆశయాలు అమలు కాలేదు ప్రజల శ్రేయస్సు' ఆరోగ్యం పరిశుభ్రతతో ముడిపడి ఉందని మహాత్ముడు చెప్పిన మాటలు నేటికీ మాటలు గానే మిగిలాయి. ఆశించన మేరకు బాపూజీ ఆశయాలు అమలుకాలేదు. బాపూజీ పిలుపు పాలకులకు కనువిప్పు కావాలి ప్రజల ఆరోగ్యం పరిరక్షించబడాలంటే ప్రతి వాడ ఇల్లు 'ఊరు 'పరిశుభ్రత' స్వచ్ఛత 'పచ్చదనాన్ని ఉద్యమంగా నిర్వహించాలన్న బాపూజీ మాటలు పాలకులకు ప్రభుత్వ అధికారులకు కనువిప్పు కావాలి. గాంధీజీ ఆశయాలు మరిచిపోవడంలో పోటీ మహాత్మా గాంధీ జయంతి వర్ధంతి సందర్భంగా గాంధీ గారి బోధనలు గుర్తు చేయడములో పోటీ పడే అధికారులు' పౌరసమాజం గాంధీ జయంతి అనంతరం మరిచిపోవడంలో అంతకంటే రెట్టింపు రేటుతో మరచిపోవడంలో పోటీ పడ డం శోచనీయం.

**గ్రామీణ పారిశుధ్యం విస్తరణ**

1981నాటికి గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలకు 1శాతం మాత్రమే పారిశుధ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేవి. వాటిని విస్తృత పరచడానికి1986 కేంద్ర ప్రభుత్వం గ్రామీణపారిశుధ్యం కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. 1999 నాటికి పారిశుధ్యం ఉద్యమంగా మారిపోయింది. ఈ ఉద్యమం నిర్మల్ భారత్ అభియాన్*గా మారిపోయింది. ఇరవై ఐదేళ్ల కాలంలో ఈ కార్యక్రమం పై దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయడంవల్ల 2012 నాటికి పారిశుధ్య సౌకర్యాలున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య32.7 శాతానికి చేరడం గమనార్హం. స్వచ్ఛబారత్ 2014 అక్టోబర్ 2న ప్రధాన మంత్రి నరేంద్రమోడి 'స్వచ్ఛ భారత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం వల్ల 11కోట్లకు పైగా వ్యక్తిగత మరుగు దొడ్లు 2లక్షలకు పైగా కమ్యూనిటీ శానిటరీ కంప్లెక్సలు నిర్మితమైనాయి.

**తగ్గిన శిశు మరణాలు**

పారిశుధ్యం వసతులు పరిశుభ్రత మెరుగు పడడం వల్ల దేశంలో ఏడాదికి 70వేల శిశు మరణాలు తగ్గినాయని వైద్య ఆరోగ్య సర్వేలు వెల్లడించాయి.ప్రభుత్వం పారిశుధ్యం కోసం చేస్తున్న కృషిలో గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ అనేక మారుమూల గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన సమస్య తీరలేదు. నాణ్యతలేని మరుగుదొడ్లు స్వచ్ఛ భారత్ కింద నిర్మితమైన మరుగుదొడ్ల నాణ్యత లోపించిందని పార్లమెంటరీ స్థాయి సంఘం విమర్శించడం గమనార్హం. గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన ప్రాంతాల్లో మరుగుదొడ్ల వాడకం పట్ల ప్రజలు మొగ్గు చూపడం లేదని.వాటి వాడకం తగ్గుతుందని ప్రపంచ బ్యాంకు అధ్యయన బృందం తెలిపింది. పట్టణాలలో పడకేసిన పారిశుధ్యం స్వచ్ఛ భారత్ లక్ష్యాలు అనుకున్న మేరకు సాదించబడలేదు. పట్టణాలలో'నగరాలలోపారిశుధ్యంపడకేసింది. పట్టణాలలో చెత్త గుట్టలు గుట్టలుగా పోగుబడిపోతుంది.స్వచ్ఛబారత్ అర్బన్ 2.0 ఆశయాల్లో ఒకటి. 2021లో ప్రారంభమైన ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా2411 డంపింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు పోగైన 22.11 కోట్ల టన్నుల చెత్త పేరుకుపోయింది. ఇప్పటి వరకు9.06 కోట్ల టన్నుల వ్యర్థాలను మాత్రమే తొలగించారు. జల కాలుష్యం _వ్యాధుల విజృంభణ దేశ వ్యాప్తంగా పట్టణాలలో చెత్త సేకరణ విభజన 'పుణశుద్ధి' సక్రమంగా జరగడంలేదు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల మురుగునీరు'పారిశ్రామిక రసాయన వ్యర్థాలు నేరుగా నదుల్లో చేరడం వల్ల నదులు కాలుష్యమౌతున్నాయి. జల వనరులు కలుషితం కావడం వల్ల వ్యవసాయ పంటలు విష పూరితమై కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతుంది. అపరిశుభ్ర పరిస్థితి వల్ల ప్రజలు అనేక వ్యాధుల బారినపడుతున్నారు . తగ్గుతున్న ఉత్పాదక సామర్థ్యం ఆదాయాలు ప్రజలు అనారోగ్యానికి గురై ఉత్పాదక సామర్థ్యం తగ్గడం వల్ల ఆదాయాలు తగ్గుతున్నాయి.కొనుగోలు శక్తి పెరగడం లేదు. ప్రభుత్వం అవగాహన చైతన్య సదస్సులు నిర్వహించాలి పారిశుధ్యం' స్వచ్ఛత' పచ్చదనం 'పరిశుభ్రత 'పర్యావరణ పరిరక్షణ 'శబ్ద కాలుష్యం 'వాయు కాలుష్యం 'నివారణ పద్ధతులపై ప్రజలకు ప్రభుత్వం అవగాహన చైతన్య సదస్సులు నిర్వహించాలి. స్వచ్ఛ భారత్ ప్రజా భాగస్వామ్యం పరిశుభ్రత ' పచ్చదనం' స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చెయ్యాలి. స్వచ్ఛత అవార్డులు ఇవ్వాలి పరిశుభ్రత 'పచ్చదనం స్వచ్ఛత లో మెరుగైన విధానాలను అవలంబించిన గ్రామాలను వార్డులును పట్టణాలకు స్వచ్ఛత అవార్డులు ఇవ్వడం ద్వారా ప్రోత్సహించాలి. నిధులు కేటాయించాలి పారిశుధ్య వసతుల మీధ కేంద్ర: రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు ఎక్కువ నిధులు కేటాయించి సిబ్బందిని నియమించాలి. బహిరంగ మలవిసర్జన చేసే వ్యక్తుల సంఖ్య తగ్గించడం గృహాల సంఖ్య తగ్గించడం. గ్రామీణ సమాజాలలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం. పర్యావరణానికి సరిపోయే పారిశుధ్య పద్ధతుల ఉపయోగాన్ని ప్రోత్సాహించడం. పారిశుధ్యం కోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కమ్యూనిటీ టైలెట్స్ నిర్మించడం.టాయిలెట్స్ నిర్మాణానికి ఇస్తున్న ప్రోత్సాహకాలు రూ"2000 నుండి 12000 రూ"లకు పెంచడం స్వచ్ఛత సాధనకు ఉపయోగపడే చర్యగా పేర్కొనవచ్చు. ప్రభుత్వం 'స్వచ్ఛంధ సంస్థలు ' పౌరసమాజం ఆరోగ్యం పరిశుభ్రత గురించి ప్రజల్లో ప్రచారం చెయ్యాలి. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో పారిశుద్యానికి ఉన్న ప్రాధాన్యతను వివరించాలి. పట్టణాలలో' గ్రామాలలో ఘన' ద్రవ్య 'వ్యర్థ పదార్థాల నిర్వహణకు నిధులు కేటాయించాలి. పారిశుధ్య వసతుల మెరుగుదలకు ప్రజారోగ్య రక్షణే లక్ష్యంగా కేంద్ర' రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు పరిశుభ్రత' పచ్చదనం 'స్వచ్ఛత పట్ల మరింత శ్రద్ధ పెంచి ఆరోగ్య భారత్ ఆవిర్భావానికి అంకితమవుతుందని ఆశిద్దాం.

**(జనవరి 30 మహాత్మాగాంధీ**
**78 వవర్ధంతి షాహిద్ దివాస్ ( అమరవీరుల దినోత్సవం సందర్భంగా)**
**నేదునూరి కనకయ్య**
**రాష్ట అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక కరీంనగర్**
**9440245771**



# రెండవ రోజు నామినేషన్ ల ప్రక్రియ పూర్తి....

- **103 నామినేషన్లు దాఖలు....**
- **41 కాంగ్రెస్, 36 బిఆర్ఎస్, ఎంఐఎం 02, స్వతంత్ర అభ్యర్థులు 15.....**


**మెదక్ జనవరి 29 (ప్రజా స్వరం)**

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ రెండవ రోజు నామినేషన్లు పర్వం ముగిసింది. బుధవారం మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ లో మెదక్ మున్సిపాలిటీలో 12 నామినేషన్లు వచ్చాయి. రెండవ రోజు గురువారం 103 నామినేషన్ లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందులో 41 కాంగ్రెస్ పార్టీ, 36 బిఆర్ఎస్ పార్టీ, 15 బిజెపి పార్టీ, ఎంఐఎం 02, స్వతంత్ర అభ్యర్థులు 09 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మెదక్ మున్సిపాలిటీలో మొత్తం 32 వార్డులు ఉన్నాయి. నామినేషన్లకు 11 కౌంటర్లు కు 15 మంది రిటర్నింగ్ అధికారులు, 15 మంది అదనపు రిటర్నింగ్ అధికారులను నియమించారు. ఒక్కొక్క కౌంటర్ లో మూడు వార్డులకు సంబంధించిన నామినేషన్ల సేకరించేందుకు అధికారులను ఏర్పాటు చేశారు. నామినేషన్ ల సందర్భంగా కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు మున్సిపాలిటీకి సంబంధించిన ఆస్తి, వాటర్ బిల్లుల బకాయిలు చెల్లించేందుకు ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేయడంతో ఆదాయం చెల్లించారు. నామినేషన్ కేంద్రం వద్ద పట్టణ సీఐ మహేష్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.









# భారీ ఎత్తున బి ఆర్ఎస్ పార్టీలో చేరికలు

- **కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.**

**తాండూర్, జనవరి 29( ప్రజా స్వరం) :**

తాండూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముఖ్యంగా మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ భీమ్ సింగ్, పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, అదేవిధంగా 13వ వార్డుకు చెందిన సురేష్ నాయక్ తదితరులు కలిసి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అత్యధిక వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తాండ్రు పట్టణంలో ఈ మాత్రం అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. తాండూర్ మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నరసింహులు, మాజీ గ్రంథాల చైర్మన్ రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...

**చిన్న శంకరం పేట జనవరి 29 (ప్రజాస్వరం) :**

చిన్నశంకరంపేట మండలంలోని ధరిపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల పోచయ్య గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంగళవారం రాత్రి మద్యం మత్తులో అతని భార్య కుటుంబ సభ్యులతో గొడవపడ్డాడు. దీంతో మనస్థాపానికి గురై గుర్తుతెలియని పురుగులమందు తాగగా. కుటుంబ సభ్యులుగాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. భార్య యాదమ్మ ఫిర్యాదుతో చిన్న శంకరంపేట ఏఎస్ఐ విఠల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# తూప్రాన్ మున్సిపల్ లో 57 నామినేషన్లు...

**తూప్రాన్ జనవరి 29 (ప్రజా స్వరం)**

తూప్రాన్ మున్సిపాలిటీలో రెండవ రోజు నామినేషన్ల పర్వం కొనసాగింది గురువారం 57 నామినేషన్లు దాఖలయ్యాయి ప్రశాంతంగా నామనేషన్ పక్రియ జరిగిందని టిఆర్ఎస్ 29 కాంగ్రెస్ 15 బిజెపి 8 బీఎస్పీ 1 ఇండిపెండెట్స్ 4 నామినేషన్లు వేశారని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు నామినేషన్ వేసే అభ్యర్థులు శుక్రవారం సాయంత్రం ఐదు గంటల లోపు కార్యాలయం లోపలికి రావాలని ఐదుగంటల తర్వాత అనుమతి ఉండదంటూ కావాల్సిన అన్ని పత్రాలు తో నామనేషన్ వెయ్యాలని కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు

# బానోత్ శ్రీనివాస్ నాయక్ నామినేషన్ దాఖలు

**మేడ్చల్, (ప్రజాస్వరం):**

మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా రెండవ రోజు 9వ వార్డు నుండి బానోత్ శ్రీనివాస్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గురువారం డబిల్ పూర్ భారత్ బైబిల్ కాలేజీలోని నామినేషన్ కేంద్రంలో 9వ వార్డు సోమారం నుండి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బానోత్ శ్రీనివాస్ నాయక్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతోనే తాను ప్రజా సేవ చేసేందుకు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి ప్రజల్లోకి వస్తున్నట్లు చెప్పారు. 9వ వార్డు ప్రజలు తనను గెలిపించి ఆశీర్వదించాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో పాందు అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, ప్రజల కోసం పనిచేసే తనను బిఆర్ఎస్ పార్టీ తరుపున కౌన్సిలర్ గా గెలిపించాలని శ్రీనివాస్ నాయక్ ఓటర్లను అభ్యర్థించారు.



# పోలీస్ అనుమతుల తో ఊరేగింపు చేయాలి...

- **సిఐ రంగా కృష్ణ....**

**తూప్రాన్ జనవరి 29.(ప్రజా స్వరం)**



తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ పరిధిలో నిర్వహించే ర్యాలీలు, ఊరేగింపులు మరియు డీజే సౌండ్‌ల వినియోగానికి ముందస్తుగా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ రంగ కృష్ణ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించినా, డీజే సౌండ్‌లతో ఊరేగింపుగా వెళ్లినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. కావున ర్యాలీలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించదలచిన వారు ముందుగానే మున్సిపల్ కార్యాలయం మరియు సంబంధిత పోలీస్ శాఖను సంప్రదించి అనుమతులు పొందాలని తూప్రాన్ సిఐ రంగా కృష్ణ సూచించారు.

# తాండూరు మున్సిపల్ లో రెండవ రోజు 97 నామినేషన్లు

**తాండూర్, జనవరి 29 (ప్రజాస్వరం)**

తాండూరు మున్సిపల్ పరిధిలో 36 వార్డులకు గాను గురువారం మొత్తం నామినేషన్లు 97 దాఖలు అయినాయి. మొదటిరోజు వేసిన నామినేషన్లు 11 కలిపి ఈరోజు వరకు మొత్తం నామినేషన్లు 108 వేశారు. రెండు రోజుల కల్పి టిఆర్ఎస్ పార్టీ నుంచి 37 మంది కాంగ్రెస్ నుంచి 37 మంది, ఎంఐఎం నుంచి 8 మంది బీజేపీ నుంచి 18 మంది, ఇతరులు 8 మంది నామినేషన్ దాఖలు చేశారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోడ్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరఫున నామినేషన్లు వేసేందుకు కేంద్రానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని కానీ ఇతర కౌన్సిలర్ అభ్యర్థులను కానీ డిక్లేర్ చేయలేదని విమర్శించారు. బీ ఆర్ఎస్ పార్టీ నుంచి ఉత్సాహంగా అభ్యర్థి నామినేషన్లు వేశారని తెలిపారు. ఎన్నికల్లో తాండూర్ మున్సిపల్ స్థానంలో టిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమని అన్నారు.



# వికారాబాద్ జిల్లాలో 266 నామినేషన్లు

**వికారాబాద్, జనవరి 29(ప్రజా స్వరం):**

ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా చాలా బాగా జిల్లాలోని వికారాబాద్, తాండూరు, కోడంగల్ ,పరిగి నాలుగు నియోజకవర్గాల పరిధిలోని నాలుగు మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల కోలాహలం జోరందుకుంది. వికారాబాద్ జిల్లాలో రెండవ రోజైన గురువారం కలిపి మొత్తం 266 నామినేషన్ దాఖలైనాయి. మొత్తం 259 మంది నామినేషన్ దాఖలు చేశారు. వికారాబాద్లో 34 వార్డులకు గాను 95 నామినేషన్లు రాగా వీటిలో టిఆర్ఎస్ 29 ,కాంగ్రెస్ 43, ఎంఐఎం 5 ,బిజెపి 15 ఉన్నాయి. తాండూర్ లో మొత్తం 36 వార్డులకు గాను 108 దాఖలు కాగా వీటిలో బీ ఆర్ఎస్ 37, కాంగ్రెస్ 37, ఎంఐ 8, బిజెపి 18 ఉన్నాయి. పరిగి మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులకు గాను 43 నామినేషన్ల రాగా వీటిల్లో బిఆర్ఎస్ పద్దెనిమిది, కాంగ్రెస్ 12, బిజెపి ఎనిమిది నామినేషన్లు దాఖలు అయ్యాయి. కొడంగల్ మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు గాను 24 నామినేషన్ దాఖలు బాగా వీటిలో బీ ఆర్ఎస్ 9, కాంగ్రెస్ 4, ఎంఐఎం రెండు, బిజెపి రెండు నామినేషన్లు దాఖలు అయినాయి.



# షోరూంలోనే వాహన రిజిస్ట్రేషన్...

- **జిల్లాలో అమల్లోకి నూతన విధానం.... కొనుగోలు చేస్తే సాయంత్రానికి పూర్తి....**
- **జిల్లా రవాణాశాఖాధికారి వెంకటస్వామి...**

**మెదక్ జనవరి 29 (ప్రజా స్వరం)**

నాన్‌ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు కొనుగోలు చేసేవారు రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయానికి రావాల్సిన అవసరం ఉండదు. కార్లు, ద్విచక్రవాహనాలు కొనుగోలు చేసిన వారు ఇకపై షోరూంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకోవచ్చు. రవాణా శాఖ కొత్తగా ప్రవేశపెట్టిన ఈ విధానం ఈ నెల 24 నుంచి జిల్లా వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిందని జిల్లా రవాణా శాఖాధికారి వెంకటస్వామి తెలిపారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని న్యూ వాసు హీరో మోటార్స్ షోరూంలో వాహనదారులకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ (టీఆర్) పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 వరకు కొనుగోలు చేసిన వాహనాలకు మాత్రం రవాణా శాఖ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ జరుగుతుందని డీటీఓ తెలిపారు. అలాగే, వాణిజ్య వాహనాలకు సంబంధించి రవాణా శాఖ కార్యాలయానికే రావాలని పేర్కొన్నారు. మిగతా వాహనాల(కార్లు, ద్విచక్రవాహనాలు)కు షోరూం డీలర్లే శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేస్తారని తెలిపారు. వాహనదారుడు షోరూమ్ లో ఉదయం వాహనాన్ని కొనుగోలు చేస్తే సాయంత్రానికి శాశ్వత రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని తెలిపారు. ఒకవేళ సాయంత్రం కొనుగోలు చేస్తే మరుసటి రోజు ప్రక్రియ చేస్తారని పేర్కొన్నారు. ఇందుకోసం అవసరమైన పత్రాల(ఇన్వాయిస్ ఫారం21, 22, ఇన్సూరెన్స్, చిరునామా ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్, పాన్ కార్డు వాహనాల ఫొటో)లను డీలర్లే ఆన్లైన్లో అప్లోడ్ చేయనుండగా రవాణా శాఖ కార్యాలయంలో పరిశీలించి రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయిస్తామని తెలిపారు. ఆపై గతంలో మాదిరిగానే స్పీడ్ పోస్ట్ ద్వారా వాహన యజమానికి కార్డు చేరుతుందని చెప్పారు. ఈ ప్రక్రియలో వాహనదారులకు సమస్యలు ఎదురైతే ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయం ద్వారా ఉద్యోగులు ఎన్ఫోర్స్మెంట్తో పాటు ఇతర సేవలపై పూర్తిగా దృష్టి సాధించే అవకాశముంటుంటుందని డీటీఓ వెల్లడించారు. ఈ కొత్త విధానంతో వాహనదారులకు రాకపోకలు. రవాణా ఖర్చు.. సమయం వృథా కాకుండా ఉంటుందన్నారు. నిత్యం రవాణా శాఖ కార్యాలయంలో సుమారు 50 రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా, ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 షోరూమ్ ల్లో జరగనున్నాయి. ఇప్పటికే షోరూం డీలర్లకు ఈ ప్రక్రియ పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో హీరో మోటార్స్ ప్రొప్రైటర్ బండ నరేందర్, బద్రినాథ్, వాహనదారులు, రవాణా శాఖ సిబ్బంది సందీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ సంబంధం తోనే బాలేష్ హత్య.....

- **సిఐ రంగా కృష్ణ**

**తూప్రాన్ జనవరి 29 (ప్రజాస్వరం)**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లోని బండమీది పల్లిలో గురువారం ఒక వ్యక్తి హత్యకు గురయ్యాడని తూప్రాన్ సిఐ రంగా కృష్ణ తెలిపారు. అక్రమ సంబంధం తో హత్య జరిగిన సంఘటన చోటుచేసుకుందని ఆయన తెలిపారు.సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి అదే గ్రామానికి చెందిన బాలేష్ అనే వ్యక్తిసాయిలు భార్యతో గత కొన్నాళ్లుగా అక్రమ సంబంధం పెట్టుకుని సహజీవనం సాగిస్తున్నాడు భర్త సాయిలు ఇది గమనించి పలుమార్లు హెచ్చరించినప్పటికీ మానుకోకపోవడంతో గురువారం రాత్రి బాలేష్ భార్యతో ఉండగానే గొడ్డలితో నరికి చంపేశాడు. సాయిలు హత్య చేసి నేరుగా పోలీసులకు లొంగిపోయారు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తూప్రాన్ సిఐ రంగా కృష్ణ బండమీది పల్లెకు వెళ్లి చూడగా గ్రామానికి సమీపంలో ఒక వ్యక్తి చనిపోయినట్లు కనిపించడం జరిగింది. గ్రామస్తులు విచారించగా సాయిలు భార్యతో బాలేష్ కు అక్రమ సంబంధం ఉన్న విషయం తెలిసింది కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తూప్రాన్ సిఐ తెలిపారు




# లాభసాటి పంటలను పండించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి**

**వికారాబాద్, జనవరి 29:(ప్రజా స్వరం):**

అధిక దిగుబడితోపాటు లాభసాటి పంటలను పండించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అధిక సాంద్రత పంటల సాగు, నానో యూరియా, డిఎపి వాడకం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు అధిక లాభాలు వచ్చే విధంగా పంటల సాగుకు ప్రోత్సహించాలన్నారు. పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలుకువలను రైతులకు తెలియజేయాలన్నారు. సన్న రకం వరిని సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, అదేవిధంగా సన్న రకం పండించిన రైతులకు క్వింటాల్ కు 500 రూపాయలు ప్రభుత్వం అందజేస్తున్న విషయాన్ని తెలియజేస్తూ వారిలో అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఎలాంటి వరిని పండిస్తే అధిక లాభాలు వస్తాయో అనే విషయాన్ని కూడా రైతులకు సూచించాలని ఆమె తెలిపారు. రైతులు శాస్త్రవేత్తలు సూచించిన విధంగా పంటలు సాగు చేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం మాట్లాడుతూ.. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులు రూపొందించిన వివిధ రకాల పంటలు సాగు చేసే విధంగా శాఖ పరంగా దృష్టి సారిస్తామన్నారు. రైతులకు వివిధ కంపెనీల వల్ల నాణ్యమైన విత్తనాలను అందించకపోవడం వల్ల రైతులు మోసపోతున్నారని, రైతులకు ముందస్తుగానే అన్యాయం జరగకుండా సూచనలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆలస్యంగా నాట్లు వేయడం వల్ల దిగుబడి తక్కువగా వస్తుందని, రైతులందరూ సమయానుకూలంగా నాట్లు వేసే విధంగా రైతులకు సూచించాలన్నారు. సన్న రకాల వరిని పండించడంతోపాటు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన అధికారులు ఆయన సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు రాజేశ్వర్ రెడ్డి, రాజా మధు శేఖర్, ఏడిఏలు సందీప్, శంకర్ రాథోడ్, లక్ష్మీ కుమారి, వెంకటేశం, కొమరయ్య, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాజకీయ కూటమి ఏర్పాటు

- **స్థానిక ఎన్నికల నుంచి కలిసే బరిలోకి**
- **జనరల్ సెక్రటరీ కపిలవాయి దిలీప్ కుమార్**

**సికింద్రాబాద్, జనవరి 29 (ప్రజా స్వరం):**

భావసారూప్యత కలిగిన ఎన్నికల కమిషన్ గుర్తింపు కలిగిన తొమ్మిది రాజకీయ పార్టీలు కలిసి తెలంగాణ రాజకీయ కూటమిగా ఏర్పడ్డాయని కూటమి సెక్రటరీ జనరల్ కపిలవాయి దిలీప్ కుమార్ తెలిపారు. కవాడిగూడ ఆర్ఎల్డీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ అవినీతి పార్టీలేనని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ బలహీన పడిందన్నారు.'బహుజనులకే రాజ్యాధికారం - మేమెంతో మాకంత' నినాదంతో రాబోయే స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కూటమిగా పోటీ చేస్తామని వెల్లడించారు. సింగరేణి అవినీతికి కేంద్రంగా మారిందని ఆరోపిస్తూ సంస్థను మూసివేయాలని డిమాండ్ చేశారు. మైనింగ్ కొనసాగించాలంటే 51 శాతం వాటా కార్మికులకు, 25 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి, 24 శాతం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాలన్న విధాన నిర్ణయం అవసరమన్నారు. కూటమి వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో కూటమికి విజయావకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మరిన్ని పార్టీలను కలుపుకొని బలంగా పోటీ చేస్తామని తెలిపారు.కూటమి అధ్యక్షుడు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ ...తెలంగాణలో నిధులు, నీళ్లు, నియామకాలు దళిత-బహుజనులకు దక్కలేదని విమర్శించారు. రాష్ట్రంలో 28 లక్షల నిరుద్యోగులు ఉన్నా ఇప్పటివరకు కల్పించిన ఉద్యోగాలు తక్కువేనన్నారు. యువతను రాజకీయాల్లోకి తీసుకొచ్చి సంఘటితంగా పోరాడతామని తెలిపారు.ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు రమావత్ లాలూ నాయక్ ,డేవిడ్ ఆంద్రూ ,ఈడ శేషగిరి రావు, నారగోని తదితరులు పాల్గొన్నారు.




# రైల్వేల అభివృద్ధికి వ్యవస్థాగత సంస్కరణలు, నైపుణ్య వృద్ధి కీలకం

- **దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ**

**సికింద్రాబాద్, జనవరి29 ( ప్రజా స్వరం ):**

రైల్వేల సమగ్ర అభివృద్ధికి వ్యవస్థాగత సంస్కరణలు, సిబ్బంది నైపుణ్యాల పెంపుదల అత్యంత కీలకమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అన్నారు. న్యూ బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో గురువారం నిర్వహించిన 70వ రైల్వే వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జోన్‌లో ఉత్తమ పనితీరు కనబరిచిన డివిజన్లు, విభాగాలకు ఎఫిషియెన్సీ షీల్డ్‌లను, అధికారులు-సిబ్బందికి విశిష్ట రైల్ సేవా అవార్డులను అందజేశారు. ఓవర్ ఆల్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఎఫిషియెన్సీ షీల్డ్‌ను హైదరాబాద్, గుంతకల్లు డివిజన్‌లు సంయుక్తంగా సాధించాయి. మొత్తం 35 ఎఫిషియెన్సీ షీల్డ్‌లు వివిధ డివిజన్‌లు, విభాగాలకు ప్రదానం చేయగా, 86 మందికి వ్యక్తిగత అవార్డులు అందాయి.ఉద్యోగులే సంస్థ బలమని పేర్కొన్న జీఎం.. వినియోగదారుల సేవ, భద్రత, నిర్వహణ రంగాల్లో కాలానుగుణ మార్పులతో ముందుకు సాగాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ రైల్వేలు అభివృద్ధి పథంలో సాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాశ్, సీనియర్ డిప్యూటీ జీఎం ఆశిష్ మెహ్రోత్రా, డిప్యూటీ జీఎం ఉదయనాథ్ కోట్లా, డివిజనల్ రైల్వే మేనేజర్లు, ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999